**Successfully provided medical services to 1500 people in department of pediatric**

సాక్షి

# అత్యాధునిక సేవలు మరింత మెరుగు



విజయోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా, పీడియాట్రిక్ విభాగం వైద్యులు

- ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా

బీబీనగర్: ఎయిమ్స్ వైద్య కళాశాలలో చిన్నారులకు అందజేస్తున్న అత్యాధునిక వైద్య సేవలను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నామని బీబీనగర్ ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా పేర్కొన్నారు. ఎయిమ్స్‌లోని పీడియాట్రిక్ కేర్ యూనిట్‌లో 1,500 మంది చిన్నారులకు విజయవంతంగా ఆరోగ్య సేవలు అందజేసిన సందర్భంగా బుధవారం విజయోత్సవ కార్యకమం నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ చిన్నారులకు వైద్యసేవలను అందించడంలో వైద్యులు అంకితభావంతో పని చేస్తున్నారని, పీడియాట్రిక్ సేవలను మరింతగా మెరుగుపరిచేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమర్జెన్సీ మెడిసిన్ లెర్నింగ్ సెంటర్, పరిశోధన విభాగం డైరెక్టర్లు జివి. రమణరావు, పీడియాట్రిక్ విభాగం ప్రధాన అధికారి మధుసూధన్ పాల్గొన్నారు.

27/03/2025 | Yadadri(Yadadri District) | Page : 7
Source : https://epaper.sakshi.com/

నమస్తే తెలంగాణ

# పీడియాట్రిక్ విభాగంలో 1500 మందికి సేవలు



ఎయిమ్స్‌లో చికిత్స పొంది డిశ్చార్జ్ అయిన బాలుడు

బీబీనగర్, మార్చి 26 : ఎయిమ్స్ దవాఖానలో పీడియాట్రిక్ విభాగంలో 1500 మందికి విజయవంతంగా వైద్య సేవలు అందించి డిశ్చార్జి చేసినట్లు డైరెక్టర్ వికాస్ భాటియా అన్నారు. ఎయిమ్స్‌లో పీఐసీయూలో నేటితో 1500 వైద్య సేవలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా జీవీకే ఎమర్జెన్సీ మెడిసిన్ లెర్నింగ్ అండ్ రీసర్చ్ డైరెక్టర్ డాక్టర్ జీవీ రమణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎయిమ్స్ ప్రయాణంలో మరొక మైలు రాయిని చేరుకుందన్నారు. పీడియాట్రిక్ క్రిటికల్ కేర్ సేవలను మరింత బలోపేతం చేయాలన్నారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న పిల్లలకు సాధ్యమైనంత ఉత్తమ సంరక్షణను అందించడంలో వైద్యులు, నర్సులు, పారామెడికల్ సిబ్బందిని అభినందించారు.

27/03/2025 | Yadadri | Page : 2
Source : https://epaper.ntnews.com/

ఈనాడు
epaper.eenadu.net

# అంకిత భావంతో పనిచేస్తే అత్యుత్తమ ఫలితాలు

బీబీనగర్, న్యూస్‌టుడే: అంకితభావంతో విధులు నిర్వహిస్తే అత్యుత్తమ ఫలితాలు వస్తాయని ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా తెలిపారు. ఎయిమ్స్ పీడియాట్రిక్స్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (పీఐసీయూ) విభాగం నుంచి బుధవారం నాటికి అనారోగ్యానికి గురైన 1500 మంది పిల్లలను సంపూర్ణ ఆరోగ్యవంతులుగా డిశ్చార్జ్ చేసి మరో మైలురాయిని అధిగమించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిల్లల అత్యవసర చికిత్సా విభాగం వైద్యులు, సిబ్బంది సేవలను ప్రశంసించారు. ఎయిమ్స్‌లో పిల్లల అత్యవసర చికిత్సా విభాగం మరింత బలోపేతం చేస్తామని ప్రకటించారు. ముఖ్య అతిథి జీవీకే ఎమర్జెన్సీ మెడిసిన్ లెర్నింగ్ సెంటర్ అండ్ రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ జీవీ రమణారావు మాట్లాడుతూ.. చిన్నారుల ఆరోగ్య సంరక్షణలో అత్యవసర వైద్య విభాగం సేవలే అత్యంత ప్రాధాన్యమైనవని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీన్ రాహుల్ నారంగ్, ఎయిమ్స్ డాక్టర్ ఆచార్య మౌనిక, సయ్యద్ జాకీ పాల్గొన్నారు.



బీబీనగర్ ఎయిమ్స్ నుంచి డిశ్చార్జ్ అవుతున్న చిన్నారికి జ్ఞాపిక అందజేస్తున వికాస్ భాటియా

Date : 27/03/2025 EditionName : TELANGANA( YADADRI BHUVANAGIRI ) PageNo : 01